బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీగా ఘంటా చక్రపాణి

బాలకిష్టారెడ్డికి జేఎన్టీయూ ఇన్‌చార్జి వీసీగా బాధ్యతలు

హైదరాబాద్, డిసెంబర్6 (నమస్తే తెలంగాణ): అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా టీజీపీఎస్సీ మాజీ చైర్మన్, ప్రముఖ విద్యావేత్త ఘంటా చక్రపాణి నియమితులయ్యారు. చాన్స్‌లర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. జేఎన్టీయూ ఇన్‌చార్జి వీసీగా తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్, ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డిని నియమించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి వీసీగా వ్యవహరించిన బుర్రా వెంకటేశం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమితులు కావడంతో ఆయన స్థానంలో బాలకిష్టారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. కాగా అంబేద్కర్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన చక్రపాణి మూడేండ్ల పాటు ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు.

వ్యవసాయ కుటుంబ నేపథ్యం

ఘంటా చక్రపాణి సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. కరీంనగర్ జిల్లా యాస్వాడ గ్రామంలో మొగిలయ్య, జనని దంపతులకు 1964లో జన్మించారు. లోయర్ మానేర్ డ్యాం నిర్మాణంలో వారి గ్రామం ముంపునకు గురికావడంతో వారి కుటుంబం పెద్దపల్లి జిల్లాలోని ధూళికట్టకు వలసవెళ్లింది. యాస్వాడలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన చక్రపాణి 1990లో ఉస్మానియా విద్యాలయంలో సోషియాలజీ పూర్తి చేశారు. ఆ తర్వాత 1992లో కమ్యూనికేషన్ జర్నలిజంలో డిప్లొమా చదివారు. సామాజిక శాస్త్రంలో 2001లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఓయూ నుంచి యూజీసీ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ పొందారు.

1985లో జర్నలిస్టుగా వృత్తి జీవితం

ఘంటా చక్రపాణి 1985లో జర్నలిస్టుగా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. 1992లో కాకతీయ యూనివర్సిటీలో సోషియాలజీ లెక్చరర్‌గా పనిచేశారు. 1994లో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రిజిస్ట్రార్, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్స్, సెంటర్ స్టాఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్, డీన్ ఆఫ్ డైరెక్టర్ సహా పలు కీలక హోదాల్లో పనిచేశారు. 2024లో సోషియాలజీ ప్రొఫెసర్‌గా ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం తెలంగాణ ఏర్పడ్డ తర్వాత తొలి టీజీపీఎస్సీ చైర్మన్‌గా పనిచేశారు.

అవార్డులు..రివార్డులు

మేధావిగా, రాజకీయ విశ్లేషకుడిగా, రచయితగా ఘంటా చక్రపాణి ప్రసిద్ధి పొందారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందారు. 2015లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారం సహా అనేక అవార్డులు అందుకున్నారు.

తెలంగాణ తల్లా? కాంగ్రెస్ తల్లా?

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్ ముద్ర కోసం కక్కుర్తి పడ్డట్టే అనిపిస్తుందని ప్రజలు విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. తెలంగాణ చరిత్ర, ఉద్యమ చరిత్ర తెలియనివాళ్లు, అసలు ఆనాడు ఉద్యమంలో భాగం కానివాళ్లు మాత్రమే ఇంతటి దారుణానికి పూనుకుంటారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పుట్టుడు చరిత్ర తెలియనోడే పెట్టుడు చరిత్రను రాయాలని భావిస్తారనే అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం మార్పును తెలంగాణ అస్తిత్వంపై ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిగానే తెలంగాణ సమాజం భావిస్తున్నది. స్థిరపడిపోయిన ప్రతీకలపై రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రతాపం చూపుతుందని ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ప్రభుత్వాలు మారితే తల్లులు మారుతారా? పార్టీకో తల్లి ఉంటుంది కానీ ప్రభుత్వానికో తల్లి ఉంటుందా? అని తెలంగాణ సమాజం ప్రశ్నల కొడవళ్లను సంధిస్తున్నది.

ప్రభుత్వాలు ప్రతీకలు మారుతాయా?

కిరీటం దైవత్వానికి ప్రతీక, భక్తికి ప్రతీరూపంగా భావించడం ఆనవాయితీగా వస్తున్నది. తల్లిని దైవంగా భావిస్తే అనాదిగా దైవాలకు (దేవుళ్ల)కు కిరీటాలే ఉంటాయి. భారతమాత, తెలుగుమాత, అంతకుముందు ఆంధ్రామాత, కన్నడమాత, ఛత్తీస్‌గఢ్ మాత.. ఏ రాష్ట్రమాతకైనా కిరీటమే ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా లీకు ద్వారా విడుదల చేసిన తెలంగాణ తల్లి విగ్రహంపై సమాజం విరుచుకుపడుతున్నది. విమర్శలు ఎక్కుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ ప్రచార చిహ్నంగా కనిపిస్తున్నదే కానీ, తెలంగాణ తల్లి రూపంగా లేదని కవులు, కళాకారులు, గాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ బతుకును ఆగం చేసే కుట్రలో భాగంగానే రేవంత్ సర్కార్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చిందని ధ్వజమెత్తుతున్నారు. 1980 దశకంలో ఆంధ్రామాత స్థానంలో ఎన్టీయార్ తెలుగు తల్లి విగ్రహాన్ని రూపుదాల్చిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో ఆ మాటకొస్తే ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ అనంతరం, కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాలు ఏర్పడినా తెలుగుతల్లి రూపాన్ని మార్చారా? అని ఉదహరిస్తున్నారు.

ఆధిపత్య భావజాలం

2006 నుంచి ఇప్పటి దాకా తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో ఎవరికీ ఎటువంటి భిన్నాభిప్రాయాలు రాలేదు. ఇప్పుడు విగ్రహ స్వరూపాన్ని మొత్తం మార్చడం వెనుక ఆధిపత్య భావజాలం స్పష్టంగా కనిపిస్తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర చిహ్నం విషయంలోనూ కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగిస్తానని, అవి రాచరిక ఆనవాళ్లు అని మొదట్లో సీఎం ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో వెనక్కి తగ్గినట్టు కనిపించినా, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలతో మరోరూపంలో వాటిపైనా 'మార్పు'ముద్ర పడదనే గ్యారెంటీ ఏమీలేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో తెలంగాణ ప్రతీకలను మార్చాల్సిన అవసరం ఏమున్నదని తెలంగాణ జనసామాన్యం కూడా ప్రశ్నిస్తున్నది.

భావోద్వేగ బంధాన్ని దెబ్బతీస్తారా?

అందెశ్రీ రాసిన 'జయ జయ జయయే' గీతాన్ని రాష్ట్రగీతంగా చేయాలని ప్రభుత్వం భావిస్తే గేయ స్వరూపం (గానరీతి కూడా) యథాతథంగా ఉంచాల్సిందని, అలా కాకుండా కీరవాణి స్వరపరిచిన తర్వాత ఈ గీతంలో ఉప్పొంగే భావోద్వేగం లేకుండా పోయిందనే వాదన ప్రజల నుంచి వినిపించింది. తాజాగా తెలంగాణ తల్లి రూపం విషయంలో ఏకంగా ప్రజల్లో స్థిరపడిపోయి, ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహంతో భావోద్వేగ బంధాన్ని వేసుకున్న తెలంగాణ సమాజాన్ని ప్రభుత్వం అవమానపరిచిందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

ఏ విగ్రహం ఏర్పాటు చేస్తున్నరు?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తేతెలంగాణ): తెలంగాణ ఉద్యమ సమయంలో మేధావులు, శిల్పులు, కళాకారులు, సాహితీవేత్తలతో కేసీఆర్ చర్చించి తెలంగాణ తల్లి విగ్రహానికి రూపకల్పన చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడు కురుచబుద్ధితో విగ్రహ స్వరూపం మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం బాధాకరమని వాపోయారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 'గతంలో ఇందిరాగాంధీ ఏర్పాటు చేసిన భరతమాత రూపాన్ని మోదీ ప్రభుత్వం ఏమైనా మార్చిందా?, హైదరాబాద్‌లో తెలుగుతల్లి, కన్నడతల్లి విగ్రహాలను మేమేమైనా మార్చినమా?'అని ప్రశ్నించారు. అసలు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లా? అర్థం కావడంలేదని ఎద్దేవాచేశారు. 'నాలుగేండ్ల తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, రాహుల్ తండ్రి రాజీవ్‌గాంధీ విగ్రహం స్థానంలో ముమ్మాటికీ తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పి తీరుతామని స్పష్టంచేశారు. 'రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పంపాల్సిన చోటుకే పంపిస్తాం గుర్తుంచుకో రేవంత్‌రెడ్డీ' అంటూ కేటీఆర్ హెచ్చరించారు.

మాయం, మోసం.. రెండూ కలిస్తే కాంగ్రెస్

మాయం..మోసం రెండూ కలిస్తే కాంగ్రెస్ పార్టీ అని కేటీఆర్ ఎద్దేవాచేశారు. 'తెలంగాణ తల్లి నెత్తిన కిరీటం మాయం. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ మాయం. తెలంగాణ తల్లి కాళ్ల కడియాలు మాయం. తెలంగాణ రాష్ట్ర రవాణా లోగోలో చార్మినార్, కాకతీయ కళాతోరణం మాయం. తెలంగాణ రైతుల భూములు మాయం. మూసీ నది ఒడ్డున పేదల ఇండ్లు మాయం. టీఎస్‌లో 'ఎస్' మాయం. ఖజానాలో కాసులు మాయం. మాయం చేయడం.. మోసం చేయడం మినహా ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ చేసిందేమిటి ? ప్రజలకు ఒరిగిందేమిటి ?' అని దుయ్యబట్టారు.

ముమ్మాటికీ కాంగ్రెస్ చెయ్యి గుర్తు తల్లే

తెలంగాణ తల్లి కొత్త విగ్రహం కాంగ్రెస్ చెయ్యి గుర్తు తల్లి అంటరు. కానీ తెలంగాణ తల్లి అనరు. తెలంగాణ మీద, కేసీఆర్ మీద ద్వేషభావాన్ని పెంచుకొని చంద్రబాబు చెప్పినట్టల్లా ఆడే నాయకుడి తీరుగా తెలంగాణలో పాలన సాగుతున్నది. విగ్రహ మార్పుతో ఇది తుగ్లక్ పాలనే అని మరోసారి రుజువైంది. మార్పు అంటే ప్రజల బతుకులు మారుతయని అనుకున్నరు. కానీ, విగ్రహాలు, చిహ్నాలను మార్చే కథ తెచ్చిండు. మన బతుకు చిత్రం ఆవిష్కరించేలా కేసీఆర్ తెలంగాణ తల్లిని తీసుకొచ్చారు. చరిత్ర తెలియనివాడు, పాలకుడు అయితే ఇట్లే ఉంటది.

- రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే

బతుకమ్మ మీద కోపమెందుకు?

కిరీటం, నగలు లేని శ్రామిక స్త్రీ మూర్తిని పెడతారకున్నాం. నగలు ఉంచారు, భూస్వామ్య కుటుంబ స్త్రీగానే పెట్టారు. చేతిలోని బతుకమ్మను తీసేశారు. చెయ్యి గుర్తు తోచేలా అభయ హస్తం పెట్టించారు. బతుకమ్మ ఉండకూడదని, దేవతలా కాదు, ధనిక భూస్వామ్య పడతిలా ఉండాలని నిర్ణయించారని విగ్రహ రూపమే చెప్తున్నది. బతుకమ్మ మీద ఎందుకో కోపం, ఇంత అభ్యంతరం.

- దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్సీ

చెయ్యి గుర్తున్న విగ్రహం కాంగ్రెస్‌కే తల్లి: వాసుదేవరెడ్డి

చెయ్యి గుర్తుతో ఉన్న రాష్ట్ర నూతన విగ్రహం కాంగ్రెస్ తల్లి అవుతుంది కానీ, తెలంగాణ తల్లి ఎప్పటికీ కాలేదని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కేతి రెడ్డి వాసుదేవరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పేరుతో తెలంగాణ చరిత్రపై, అస్తిత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి దాడి చేస్తున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. తెలంగాణ తల్లి అంటే ఒక దేవతామూర్తి అని, కిరీటం లేకుండా దేవత ఉంటుందా? అని నిలదీశారు. బతుకమ్మ లేదు, అస్తిత్వం లేదు, అసలు ఆత్మే లేక పిచ్చోడి చేతిలో రాయిలా తెలంగాణ తల్లి విలవిల్లాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యమ చిహ్నాలపై రేవంత్ దాడి : దాసోజు

తెలంగాణ ఉద్యమ చిహ్నాలపై సీఎం రేవంత్‌రెడ్డి దాడులు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్ ఒక ప్రకటనలో విమర్శించారు. మనదేశంపై విదేశీయులు దండయాత్రలు చేసి, దేవతా విగ్రహాలను విధ్వంసం చేసినట్టుగా రేవంత్‌రెడ్డి అదే పంథాలో తెలంగాణ చరిత్రను చెరిపేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి ఈ ప్రాంత అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. 'కాకతీయ కళాతోరణంపై కులవివక్ష చూపిస్తున్నారని, చార్మినార్ ఆనవాళ్లను చెరిపేయాలనే కుట్రలు చేస్తున్నారని శుక్రవారం ఎక్స్ వేదికగా దాసోజు విమర్శించారు.

సంస్కృతిని విస్మరిస్తే ప్రజలు క్షమించరు:కిశోర్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరిస్తే ప్రజలు సహించరని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కే కిశోర్‌గౌడ్ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. పార్టీలు మారినట్టుగానే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చాలని చూస్తున్నారని పేర్కొన్నారు. తల్లి రూపం ఎప్పుడూ ఒకేరకంగా ఉంటుందని, ప్రభుత్వం మారినంత మాత్రాన రూపం ఎలా మారుతుందని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం సీఎం దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

ఉపాధి కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇల్లు!

- రెండు గదులలోపు కచ్చా ఇల్లు ఉంటేనే అర్హులు
- కేంద్రప్రభుత్వ యాప్‌తోనే లబ్ధిదారుల ఎంపిక
- తప్పుడు వివరాలిస్తే ఆధార్ కార్డుతో గుర్తింపు
- అత్యంత నిరుపేదలకే ఇండ్ల మంజూరుకు అవకాశం
- రాష్ట్రం నుంచి చేజారిన మంజూరు అధికారం

హైదరాబాద్, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన కార్యక్రమంలో 82లక్షల దరఖాస్తులు స్వీకరించింది. తొలివిడతగా 4.5లక్షల ఇండ్లు మంజూరు చేస్తామని ఆర్భాటంగా ప్రకటించింది. కానీ ఇప్పుడు ఇండ్లు ఇచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో లేదు. కేంద్రం రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగనుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని పీఎంఏవైతో అనుసంధానం చేయడంతో లబ్ధిదారుల ఎంపిక అత్యంత జఠిలంగా మారింది. దరఖాస్తు చేసుకోవడానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరి. ఆధార్ కార్డు ద్వారా దరఖాస్తుదారుల వివరాలను కేంద్రం సేకరిస్తుంది. ఎవరైనా తప్పుడు వివరాలు ఇచ్చినా కేంద్రం రూపొందించిన ప్రత్యేక యాప్ గుర్తిస్తుంది.

ఇందిరమ్మ ఇండ్లకు అర్హతలు

ఇల్లు లేని నిరుపేదలు, ఒకవేళ ఇల్లు ఉంటే అది రెండు గదులలోపు కచ్చా ఇల్లు అయితే ఇందిరమ్మ ఇంటి దరఖాస్తులు అర్హులు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా రోజువారీ కూలీ అయి ఉండాలి. కుటుంబ సభ్యులు, సంపాదించే వ్యక్తులు, స్థిర, చరాస్తుల వివరాలు, రేషన్ కార్డు, ఆదాయం, సొంత ఇల్లు ఉందా? ఉంటే అది పక్కా ఇల్లా కాదా? సొంత జాగా ఉందా? ఉంటే ఎంత ఉంది? కరెంటు కనెక్షన్, ఇంట్లో ఫ్రిజ్, టీవీ, వాహనం? గ్యాస్ కనెక్షన్ ఉందా? గతంలో ప్రభుత్వం నుంచి ఏమైనా లబ్ధిపొందారా? వాటి వివరాలు వంటి సమాచారం యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రజాపాలన దరఖాస్తులు, ఇంటింటి సర్వే వివరాల ఆధారంగా గృహనిర్మాణ శాఖ అధికారులు యాప్‌లో నియోజకవర్గాలవారీగా దరఖాస్తు చేస్తారు. వికలాంగులు, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఉంటుంది.

లబ్ధిదారుల ఎంపిక ఎలా?

కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది దేశవ్యాప్తంగా 2కోట్ల ఇండ్లు మంజూరు చేయనున్నట్టు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన 4.5లక్షల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తుందా లేదో వేచిచూడాల్సిందే. ఇళ్ల మంజూరులో కేంద్రం రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుంటుంది. నియోజకవర్గాలవారీగా యాప్‌లో వివరాలు నమోదు చేయడం వల్ల అన్ని నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం దక్కే అవకాశముందని అధికారులు చెప్తున్నారు.

హామీ సరే.. పైసలెట్లా?

రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5లక్షల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ కేంద్రం ఒక్కో ఇంటికి ఇచ్చేది రూ.1.20 లక్షలు మాత్రమే. మిగిలిన రూ.3.80 లక్షలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. కానీ ఆ మేరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్లకు రోజుకొక మెలికలు పెరుగుతున్నట్టు కనిపిస్తున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

ఇందిరమ్మ ఇల్లు , పీఎంఏవై అర్హతలు

- భూమి లేని, ఇల్లు లేని కుటుంబాలు
- రెండు గదుల ఇల్లు, కచ్చా ఇల్లు ఉన్నవారు. ఇంటి పైకప్పు కాంక్రీట్‌తో ఉండకూడదు
- 25ఏళ్లు పైబడిన అక్షరాస్యత కలిగిన పురుష సభ్యుడు లేని కుటుంబం
- దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత
- పర్మినెంటు ఉద్యోగం ఉండకూడదు, రోజువారీ కూలీ అయి ఉండాలి

దరఖాస్తు చేసేందుకు కావాల్సిన ముఖ్య ధ్రువపత్రాలు

- ఆధార్ కార్డు నంబర్, సెల్ఫ్ అటెస్టెట్ ఆధార్ కార్డు.
- దరఖాస్తుదారులు నిరక్షరాస్యులైతే వేలిముద్రతో కూడిన కన్సెంట్ లెటర్ తప్పనిసరి
- ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్ఆర్ఈజీఏ) జాబ్ కార్డు
- బ్యాంకు ఖాతా వివరాలు(ఓరిజినల్, డూప్లికేట్)
- స్వచ్ఛ భారత్ మిషన్(ఎస్‌బీఎం)నెంబరు, (మరుగుదొడ్డి కోసం నమోదు చేసుకున్న వివరాలు)

ప్రిన్సిపాల్‌ను కాల్చిచంపిన విద్యార్థి

మందలించినందుకు దారుణం

భోపాల్: ఇష్టారీతిన, మొండిగా ప్రవర్తిస్తున్న విద్యార్థిని మందలించిన ప్రిన్సిపాల్ దారుణ హత్యకు గురయ్యారు. మధ్య ప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాలో ఉన్న ధమోరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ దారుణం జరిగింది. పోలీసు ఇన్‌స్పెక్టర్ పుష్పేంద్ర యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం, పన్నెండో తరగతి చదువుతున్న విద్యార్థి (17) ప్రవర్తన సరిగా లేకపోవడంతో ప్రిన్సిపాల్ ఎస్కే సక్సేనా (55) గతంలో మందలించారు. తీవ్ర ఆగ్రహానికి గురైన ఆ విద్యార్థి శుక్రవారం పాఠశాలకు గైర్హాజరయ్యాడు. కానీ ప్రిన్సిపాల్ కదలికలను గమనిస్తూ, ఆ పాఠశాల వద్ద దేశవాళీ తుపాకీతో ఆయన తలపై కాల్పులు జరిపాడు. ఆయన అక్కడికక్కడే కుప్పకూలి, ప్రాణాలు కోల్పోయారు. ఆయన స్కూటర్‌పైనే నిందితుడు పారిపోయాడు. ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లో ఆ మైనర్ విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేశారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు

వరంగల్ జిల్లా నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులను నిర్బంధించిన పోలీసులు

బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

అక్రమ అరెస్టులపై భగ్గుమన్న తెలంగాణ

- జిల్లాల్లో బీఆర్ఎస్ నేతల నిరసనలు
- హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిపై కేసులు అప్రజాస్వామికం
- ప్రభుత్వం నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ నాయకులు

నెట్‌వర్క్ నమస్తేతెలంగాణ, డిసెంబర్ 6 : ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నేతలపై సర్కారు అప్రజాస్వామిక వైఖరి అవలంబిస్తున్నదని గులాబీ శ్రేణులు భగ్గుమన్నాయి. చలో ట్యాంక్‌బండ్‌కు బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా గులాబీ దండు కదిలింది. హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమని నేతలు, కార్యకర్తలు మండిపడ్డారు. అరెస్టులు, హౌజ్ అరెస్టులతో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. తెలంగాణలో నిరసన తెలిపే హక్కు లేదా అని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు.

అడ్డగింతలు, అరెస్టులు, నిర్బంధాలు

హరీశ్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టులకు నిరసనగా చలో ట్యాంక్‌బండ్‌కు బయల్దేరిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావును ఇంట్లో నిర్బంధించారు. ఆర్మూర్, బాల్కొండలోనూ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను అరెస్టు చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావును పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ పాలన అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తున్నదని, రాక్షస పాలన అంతం ఎంతో దూరంలో లేదని రాజేశ్వర్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించారు. రాష్ట్రంలో పోలీసులు హద్దులు దాటుతున్నారని మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రశ్నించే నేతలను అర్ధరాత్రి జైలుకు పంపడమేంటని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. రేవంత్ కుట్రలను కోర్టుల వేదికగా ఎదుర్కొంటామని మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య స్పష్టంచేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ నేతల అరెస్టులు కొనసాగాయి. బీఆర్ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను పోలీసులు హౌజ్‌అరెస్ట్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా పోలీసులు గులాబీ నేతలను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. కాంగ్రెస్ సర్కారు హరీశ్‌రావును అరెస్టు చేసిందంటే రేవంత్ పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డట్టే అని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/Online Auction/2024-25 — PUBLIC NOTICE GOLD AUCTION — 05/12/2024

Notice is hereby given to the public in general and the account holders in particular that e-auction of the pledged gold ornaments in the below mentioned account/s will be conducted by Federal Bank Ltd, on 18-12-2024 through online portal, https://gold.samil.in Interested buyers may log on to the auction portal or contact the Bank at contact@federalbank.co.in for further information. In case e-auction is not materialised for any reason on the date mentioned above, with respect any or all items of the pledged ornaments, Bank shall be conducting private sale of the items on any subsequent date/s without further notice.

Br. Alkapur Township : Sri Sai Meadows,7-16/1/2/11 C, Plot C1 & C2, Road No.8, Alkapur Township, Puppalaguda, Manikonda Muncipality, Hyderabad,Telangana- 500 089 :- 23256800030307,23256800030653. **Br. ECIL cross Roads: Maark Arcade, Mahesh Nagar, ECIL Cross Road, Kapra, Medchal Malkajgiri-500062, Ph.040-27121527:-** 16026100194759,16026100194965,16026100195210,16026100195236,16026800038322,16026800042167,16026800043553,16026800044692,16026800044825,16026800044957,16026800045145,16026800045475,16026800045491,16026800045863,16026800046283,16026800047299,16026800048628,16026800048909,16026800049865,16026800052331,16026800052406,16026800052562,16026800052901.
Br. Hyderabad/Vanasthalipuram: Plot No.4, Vanasthali Hills, Near Panama Godown, Bhashyam School, Vanasthalipuram- 500070, Ph. 9160414430:- 19436100055008,19436100055495,19436100055552,19436800007085,19436800010410,19436800010923,19436800011327,19436800014271.
Br. Hanamkonda: No: 2-6-1045/1/B, KLN Reddy Colony Hanamkonda, Main Road, Warangal- 506001 Ph:7774055586:- 23426800001398.
Br. Hyderabad/Malakpet : Ground Floor, DNO.16-11-20/6/6/1/1, Opp T V Tower, Gafoor Bagh, Hyderabad - 500036, Ph no. 24540000 :- 18266100117990,18266100118485,18266100118949,18266800043058,18266800045921,18266800049931,18266800054162,18266800054469,18266800055821,18266800055953,18266800058262,18266800058924,18266800060532,18266800061134,18266800062363,18266800065002,18266800067503.
Br. Hyderabad/Lakadi Ka Pul: Maruthi Plaza, Building No 6-2-981, Beside Shahdan College, Khairatabad, Lakdi Ka Pul, Hyderabad- 500 004, Ph.040-23322966:-